జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
మంగళవారం | 21 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5



## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న అడిషనల్ డీసీపీ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు,విచారణ నివేదికలు, సి సి టి ఎన్ ఎస్ అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు,

మిగతా 2 లో...



## పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు అడ్డుకట్టా ...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ, మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు ముందస్తుగా అడ్డుకట్ట వేయవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ,మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లాలో వెక్టర్ బార్న్ ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.జిల్లా అధికారులు ఫీల్డ్ సందర్శనలు నిర్వహించే సమయంలో ఎక్కడైనా పారిశుధ్యం మెరుగుపరచాల్సిన అవసరం ఉంటే వెంటనే సంబంధిత పంచాయతీ లేదా మున్సిపాలిటీ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.దోమలు నీటిలో పెరుగుతాయని, ఎక్కడా నీటి నిల్వలు ఉండకూడదని, తాగునీటి లీకేజీలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న పొదలను తొలగించి దోమల పెరుగుదలకు అవకాశం ఇవ్వకూడదన్నారు.ప్రజల్లో పారిశుధ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి వెక్టర్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని, మలేరియా, డెంగ్యూ కేసులను వెంటనే గుర్తించి

మిగతా 2 లో...

## పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి



- రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం 44వ డివిజన్ లో 1.5 కోట్లతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** స్థానిక నగర అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ లో కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 44వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలని తెలిపారు.స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు, ప్రజలు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యత కాపాడాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా

మిగతా 2 లో...

## సంక్షేమ వారం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా యంత్రాంగం

- 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ
- ఏప్రిల్ 20 నుండి 26 వరకు ప్రత్యేక కార్యక్రమాలు
- 166 హాస్టళ్లు, కేజీబీవీలు,రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ శానిటేషన్ డ్రైవ్
- ఫీల్డ్ స్థాయిలో విస్తృతంగా పర్యవేక్షణ చేసిన అధికారులు
- విద్యార్థుల ఆరోగ్యం, శుభ్రతపై ప్రత్యేక దృష్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా

మిగతా 2 లో...

## జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

- అభివృద్ధి పనులపై అధికారులతో ప్రత్యేకంగా సమావేశమైన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాతో పాటు ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సమీక్ష జరిపారు. ఖమ్మం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి తుమ్మల జిల్లా ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఖమ్మం నగరంలో నిర్మాణం జరుగుతున్న కేబుల్ బ్రిడ్జి నిర్మాణం పై ఆర్ అండ్ బి అధికారులతో చర్చించారు. ఖమ్మం నగరంలో నిర్మాణం జరుగుతున్న సైడ్ డ్రైన్ల నిర్మాణం దగ్గర నుంచి అభివృద్ధి పనులకు సంబంధించి ఒక్కొక్కటిగా పనుల పురోగతిపై తుమ్మల అధికారులతో మాట్లాడారు. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడుతూ మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు సంబంధించి తెలుసుకున్నారు వెంటనే పనులు పూర్తి చేయాలని మరోసారి ఖమ్మం నగర ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా చూడాలని తుమ్మల అధికారులను ఆదేశించారు.నిర్దేశించిన లక్ష్యాల లోపు

మిగతా 2 లో...

## పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

పచ్చదనంతో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ, కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉన్నతాధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి పనులను పూర్తి చేయాలని తుమ్మల అధికారులను ఆదేశించారు. పనులు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.విద్యాశాఖ అధికారులతో తుమ్మల పాఠశాలలకు సంబంధించిన అంశాలను చర్చించారు పనుల వేగంగా పనులు పూర్తి కావాలని స్పష్టం చేశారు.

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

(మొదటి పేజీ తరువాయి...)

పరిసరాలను పరిశీలించారు. రానున్న ఎన్నికలకు క్షేత్రస్థాయిలో అవగాహన ఉండాలని సెక్టర్ పోలీస్ ఆఫీసర్లకు సూచించారు.నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలను నిఘా పెట్టాలన్నారు.

## సంక్షేమ వారం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా యంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి...)

సంక్షేమ వారం కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది.వెల్ఫేర్ వీక్ కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లాలోని హాస్టల్స్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు,ఆదర్శ పాఠశాలలు, రెసిడెన్షియల్ గురుకులాలకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా, ఇన్చార్జులుగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మొదటి రోజు సోమవారం సంబంధిత అధికారులు ఫీల్డ్ స్థాయిలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించి కిచెన్, శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా 166 హాస్టళ్లు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ శుభ్రత కార్యక్రమం విజయవంతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు,తహసీల్దార్లు, ఏఈ,డిఈలు, ఎంపీడీవోలు ప్రత్యక్షంగా పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల పరిసరాలను పరిశీలించి, శుభ్రత స్థాయిని తనిఖీ చేయడంతో పాటు కామన్ డైట్ అమలు పరిస్థితులను పరిశీలించారు.విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా శానిటేషన్ ప్రాముఖ్యతను వివరించి,పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.వెల్ఫేర్ వీక్ లో భాగంగా నేడు వెల్ఫేర్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్, ఏప్రిల్ 22న హాస్టల్స్ కు ఉన్న చిన్నపాటి మరమ్మతులు చేపట్టడం, ఏప్రిల్ 23న తల్లి దండ్రులు,ఉపాధ్యాయుల సమావేశం, ఏప్రిల్ 24న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు,ఏప్రిల్ 25న విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు, ఏప్రిల్ 26న బడి బాట కార్యక్రమం నిర్వహించనున్నారు.జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి వెల్ఫేర్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి విద్యార్థులకు ఆరోగ్యకరమైన,పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.

## పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు అడ్డుకట్టా ...

(మొదటి పేజీ తరువాయి...)

చికిత్స అందించాలనిసూచించారు. ప్రతి గ్రామంలో మే నెలలోనే ఆయిల్ బాల్స్ సరిపడా నిల్వ ఉంచాలని, మండల స్పెషల్ అధికారులు తమ పర్యటనల్లో వాటి నిల్వలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పి.హెచ్ .సీ స్థాయిలో అవసరమైన టెస్ట్ కిట్లు, మందులు సిద్ధంగా ఉంచాలని, దీనికి డీఎంహెచ్ఓ బాధ్యత వహించాలని పేర్కొన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో నమోదయ్యే డెంగ్యూ కేసులను తప్పనిసరిగా నోటిఫై చేయాలని, ఆ ప్రాంతాల్లో తక్షణ పారిశుధ్య చర్యలు, టెస్టింగ్ నిర్వహించాలని సూచించారు.జిల్లాలో జరుగుతున్న నిర్మాణ పనులు, ప్రాజెక్ట్ ప్రాంతాలను పరిశీలించి దోమల పెరుగుదలకు అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వినియోగించాలనీ సూచించారు. గత చరిత్ర ఆధారంగా గుర్తించిన హాట్ స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మిల్లర్లు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని స్వీకరించే విధంగా చూడాలని, కొనుగోళ్లలో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కాబోయే తెలంగాణ ముఖ్యమంత్రి కవితక్క అంటున్న..

**జాగృతి వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్ తో ముఖా.. ముఖి**



వైరా ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి

**ప్రశ్న, కవిత 2029లో తెలంగాణ తొలి మహిళా ముఖ్యమంత్రి అంటున్నారు ఎలా సాధ్యం**

**జవాబు,** తప్పకుండా సాధ్యమే కవితక్కని తెలంగాణ ప్రజలు ప్రత్యమ్యంగా చూస్తున్నారు.

**ప్రశ్న, కవిత లిక్కర్ కేసులో ఉన్నారు కదా? ఒక మహిళ లిక్కర్ దందాలో ఉండటం మహిళలు హర్షిస్తారా?**

**జవాబు,** చూడండి బిజెపి ప్రభుత్వం కేసీఆర్ మీద రాజకీయ కక్షతో కవితక్క మీద పెట్టిన తప్పుడు కేసు
ఆ విషయం హైకోర్టు కేంద్రానికి ముట్టికాయలు ఏస్తూ కవితక్క నిర్దోషిగా తీర్పు చెప్పింది.
అక్క అరెస్టయినప్పుడే ధైర్యంగా పిడికిలి పైకెత్తి నేను నిర్దోషిని కడిగిన ముత్యంలా బయటకు వస్తాను అన్నది అలాగే వచ్చింది. తెలంగాణ మహిళలోకం కేంద్ర ప్రభుత్వ ద్వంద విధానాలను గమనిస్తున్నారు.

**ప్రశ్న, తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీలను ఎదుర్కొని నిలబడగలదా..**

**జవాబు,** కవితక్కతో తెలంగాణ సమాజం నడుస్తున్నది అధికార, ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఆటంకాలు చేసిన పేద ప్రజల ఉన్నతి కోసం కడవరకు నిలబడే ఉక్కు మహిళ 12 ఏళ్లుగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంది ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు గతంలో 10ఏళ్లు పాలించిన కేసీఆర్ ప్రభుత్వ పాలన విఫలమైంది. అందుకే ప్రజలు గత్యంతరం లేక కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో పేదప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారు. కష్టాల్లో ఉన్న పేదల కన్నీళ్లు తుడవడానికి కవితక్క వస్తున్నారు. జాగృతి ఉద్యమంతోనే ఖమ్మం ఎలుగుమట్లలో కూల్చిన ఇండ్లు నిరుపేదలకు ఉన్న చోటే స్థలాలు ఇచ్చి ఇల్లు కట్టించడానికి ప్రభుత్వం దిగొవచ్చింది.

**ప్రశ్న, కుటుంబంలో వచ్చిన ఆస్తి తగాదాలవల్లనే కవిత బయటకు వచ్చిందంటున్నారు**

**జవాబు,** ఇది వాస్తవం కాదండి వాస్తవానికి ఆస్తుల గొడవ లేదు ఎందుకంటే కవితక్క కుటుంబం, కేటీఆర్ కుటుంబం15 ఏళ్ల క్రితమే సపరేట్గా ఉన్నారు. వాళ్ళ నాన్నగారు ఆస్తులు ఎప్పుడో పంచుకోవడం జరిగింది ఇప్పుడు ఉన్నదల్లా రాజకీయ సంఘర్షణ మాత్రమే ఆ సంఘర్షణ రావటానికి కారణం బిఆర్ఎస్ పార్టీ, జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు రాష్ట్రమంతా తిరగటానికి వీలులేదని ఆంక్షలు పెట్టారు. కేటీఆర్, హరీష్ రావు ఆ ఇద్దరు నాయకులకు మించి కవితక్కకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఆమెని పార్టీ నుండి సస్పెండ్ చేశారు. కేటీఆర్ హరీష్ రావు కుట్రతోనే ఇదంతా జరిగింది.

**ప్రశ్న, అసలు కవితని నడిపిస్తున్నది రేవంత్ రెడ్డి అంటున్నారు నిజమేనా**

**జవాబు,** ఒకసారి రేవంత్ రెడ్డి రాజకీయ చరిత్ర పరిశీలిద్దాం. ఆయన ఎక్కడి నుంచి వచ్చి ముఖ్యమంత్రి అయిండు, అసలైన కాంగ్రెస్ నాయకులను పక్కకు నెట్టి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయ్యిండు, కోమటి రెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్క ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంటి నాయకులు కావలసిన ముఖ్యమంత్రి పదవిని రేవంత్ రెడ్డి ఢిల్లీలో లాబీయింగ్ నడిపి గుంజుకున్నాడు. ఇప్పుడు ఆయన పదవి కాపాడుకోవడానికి దినదిన గండం గా ఉంది. అలాంటి వ్యక్తి కవితక్కని నడిపిస్తున్నాడంటే మీరు నిజంగా నమ్ముతారా.. కవితక్క రాబోవు కాలంలో కాంగ్రెస్, బిజెపి దోపిడీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తెలంగాణ సమాజాన్ని నడిపిస్తుంది.

**ప్రశ్న, కవిత మీకు వైరా నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చారు. ఎమ్మెల్యే టికెట్ కూడా మీకే ఇస్తారా**

**జవాబు,** తప్పకుండా అందులో మీకు ఎందుకు అనుమానం వచ్చింది. నేను వైరా నియోజకవర్గ ఇన్చార్జిని 2029 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిని కూడా నేనే.. "నో డౌట్ " కవితక్క మాటిస్తే కట్టుబడి ఉంటారు.

**ప్రశ్న, గతంలో కెసిఆర్ పార్టీ పెట్టినప్పుడు కూడా మీలాంటి ఉద్యమకారులు పని చేశారు నిర్బంధాలు ఎదుర్కొన్నారు ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులకు అవకాశాలు ఇవ్వలేదు కదా.. కవిత కూ డా అలా చేయదని గ్యారెంటీ ఏంటి**

**జవాబు,** మంచి ప్రశ్న గతంలో కేసీఆర్ ఉద్యమం మొదలు పెట్టినప్పుడు 2001లో జై తెలంగాణ నినాదాలు చేసినమ్ ఆంధ్ర బోర్డర్లో ఉన్నవైరా ప్రాంతంలో నేను, తెలంగాణ ఉద్యమాన్ని మొదలుపెట్టి ఆంధ్ర పాలకుల తోటి అవమానాలు ఎదుర్కొన్నాం. కెసిఆర్ కి అధికారం వచ్చిన తర్వాత ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవమే, అందుకే తర్వాత ఆయన పార్టీ ఎన్నికల్లో ఓడిపోయింది

**ప్రశ్న, కవిత పార్టీ పెట్టి 2029 ఎన్నికల నాటికి కాంగ్రెస్ లో విలీనం అవుతుంది అనేది ఒక ప్రచారం జరుగుతుంది, మీరు ఏమంటారు.**

**జవాబు,** అర్థం లేని ప్రశ్న, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కవితక్క పైన దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రజల్లో మైండ్ గేమ్ ని క్రియేట్ చేస్తున్నారు. ప్రజలు గమనిస్తున్నారు రాబోవు ప్రజా తీర్పును మనం చూస్తాం

**ప్రశ్న, ఒక పార్టీ నడపాలంటే ఆర్థికపరమైన అంశంతో కూడుకున్న విషయం, అలాంటిది పెద్ద పార్టీగా తెలంగాణలో ఒక రాజకీయ శక్తిగా ఎదగాలంటే అధికారంలోకి రావాలంటే ఆర్థిక నిధులు అవసరం అందుకు ఆమె దగ్గర ఉన్నటువంటి ఆర్థిక సోర్స్ ఏంటి**

**జవాబు,** చూడండి రాజకీయ పార్టీని నడిపే ఏ నాయకుడైనా, నాయకురాలు అయినా ఆర్థిక అంశం ఒక్కటే ముడిపడి ఉండదు, ఆర్థిక విషయాలను బట్టి రాజకీయ పార్టీలు ఉంటాయనేది భ్రమ, ప్రజా ఆదరణ ఉన్న పార్టీకి, ప్రజా సమూహం నుండి వనర్లు వస్తాయి.

**ప్రశ్న, కవిత ఈనెల 25న పెట్టబోయే కొత్త రాజకీయ పార్టీకి ఎంత మంది జన సమీకరణ చేస్తున్నారు.**

**జవాబు,** మేము జన సమీకరణ చేయట్లేదండి ప్రజలే స్వచ్ఛందంగా వస్తున్నారు. అక్క మొదట 35 వేల మందితో పార్టీ లాంచ్ అనుకున్నాం కానీ 50 వేల మంది రావడానికి పేరు నమోదు చేసుకున్నారు. ఇంకా రావటానికి ఆసక్తి చూపిస్తున్నారు. మేడ్చల్ హైదరాబాదులో మేము తీసుకున్న ఫంక్షన్ హాల్ సరిపోదు కాబట్టి చాలామందిని ఆపుతున్నాము. కవితక్క చేతుల మీదుగా పార్టీ లాంచింగ్ తర్వాత అక్క పెద్ద బహిరంగ సభను ప్రకటిస్తారు. ఆ సభకి 20 లక్షల మందితో భారీ సభ ఉంటుంది

**ప్రశ్న, కవిత జనంలోకి ఎలా రాబోతున్నారు. ఎన్నికల ప్రచారం ఎలా మొదలుపెట్టబోతున్నారు**

**జవాబు,** ఎన్నికల ప్రచారం కాదండి ప్రజా సమస్యలు తెలుసుకోవడం కోసం అక్క యాత్ర తలపెడతారు ఆ డేటును త్వరలో రాష్ట్ర పార్టీ మీడియా ముఖంగా తెలియజేస్తారు .

**ప్రశ్న, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డ షర్మిల తెలంగాణలో పార్టీని పెట్టి ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు. కవిత కూడా అలాగే చేస్తది అనేది ప్రచారం జరుగుతుంది. మీరు ఏమంటారు**

**జవాబు,** షర్మిలకి కవితక్కకి ఉన్న నేపథ్యాన్ని మనం చూడాలి, షర్మిల ఆంధ్ర నాయకురాలు అందుకే ఆమెకి తెలంగాణలో ఆదరణ లభించలేదు. తిరిగి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో కలిసిపోయింది కవితక్క తెలంగాణ పేగు బంధం, ఉద్యమ కెరటం, ఉక్కు మహిళ అనుకున్నది సాధించేవరకు నిద్రపోని వీరనారి కవితక్కకి షర్మిలాకి చాలా రాజకీయ వ్యత్యాసం ఉంది కాబట్టి, పోల్చడానికి వీల్లేదు, తెలంగాణ సమాజం కవితక్క ఎంట ఉన్నారు.

**ప్రశ్న, కవిత పెట్టబోయే పార్టీ మేనిఫెస్టో ఎలా ఉండబోతుంది**

**జవాబు,** అది నేనెలా చెప్తానండి నేను ఒక నియోజకవర్గానికి ఇన్చార్జిని మేనిఫెస్టో అంతా కవితక్కే నిర్ణయిస్తారు త్వరలోనే మేనిఫెస్టో విధి విధానాలు మొత్తం తెలంగాణ ప్రజల ముందు పెడతాం పేదప్రజల జీవన ప్రమాణాలను సమూలంగా మార్చబోయే మేనిఫెస్టో ప్రణాళిక రానుంది.

**చివరి ప్రశ్న, 2029 డీలిమిటేషన్లో వైరా ఎస్సీ అయ్యే అవకాశం ఉందా.. జనరల్ అయ్యే అవకాశం ఉందా.**

**జవాబు,** వైరా నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్ అయ్యే అవకాశం ఉంది.! ఇప్పుడున్న కారేపల్లి, జూలూరుపాడు, ఏన్కూరు మండలాలను తొలగించి తల్లాడను కలుపుతూ ఎస్సీ చేసే అవకాశం ఉంది. 2009లో డీలిమిటేషన్ జరిగినప్పుడు జనరల్ నియోజకవర్గమైన మధిరలో అంతర్భాగంగా ఉన్నవైరాని నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. కారేపల్లి జూలూరుపాడు ఏనుకూరు మండలాలను ఏకం చేసి ఎస్టీగా రిజర్వు చేశారు. మొదట వైరా ఎస్టి అయినందున ఈ దాప ఎస్సీ అయ్యే అవకాశం ఉంది.

– ప్రజా జ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూ వైరా

# ఎనర్గో సంస్థ టెండర్ వైఫల్యాలపై ఐ.ఎన్.టి.యు.సి గర్జన



**సత్తుపల్లి ఏప్రిల్20(ప్రజా జ్యోతి)** జె.వి.ఆర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ సి.హెచ్.పి నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ఎనర్గో' సంస్థ టెండర్ నిబంధనలను తుంగలో తొక్కి, ప్లాంట్ మనుగడను దెబ్బతీస్తోందని ఐఎన్టియుసి తీవ్రంగా ఖండించింది. ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ బి. కోటేశ్వరరావు ఆదేశాల మేరకు సోమవారం ప్లాంట్ వద్ద నిర్వహించిన భారీ గేట్ మీటింగ్‌లో యూనియన్ నాయకులు,కాంట్రాక్ట్ సంస్థ తీరును ఎండగట్టారు. టెండర్ అగ్రిమెంట్ ప్రకారం ప్రతిరోజూ 320 మంది కార్మికులు పని చేయాల్సి ఉండగా, సదరు సంస్థ కనీసం అందులో సగం మందిని కూడా కేటాయించకుండా, నిబంధనలను బాహాటంగా ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. కేవలం ఇద్దరు ముగ్గురు టెక్నీషియన్లతో పనులు సాగదీయడం వల్ల,కోట్లాది రూపాయల విలువైన యంత్రాలు తరచుగా బ్రేక్-డౌన్ అవుతూ ధ్వంసమవుతున్నాయని, దీనివల్ల సంస్థకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.అనుభవం లేని సిబ్బంది వల్ల భద్రతా ప్రమాణాలు లోపించి,కార్మికుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని, అదే సమయంలో ప్రైవేట్ సంస్థ చేయాల్సిన పనులను కూడా సింగరేణి కార్మికులపై రుద్దడం వల్ల వారు తీవ్ర పని ఒత్తిడికి లోనవుతున్నారని, పిట్ సెక్రటరీ ఎర్రవల్లి నాగేష్ పేర్కొన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించగా, జేవియర్ సిహెచ్ పి ఇంచార్జి రాంబాబు సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాంట్రాక్ట్ నిబంధనల ప్రకారం మ్యాన్ పవర్ కొనసాగించకపోతే కాంటాక్ట్ రద్దుచేసి, పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రత్నా కుమార్, అశోక్,రామకృష్ణ, యశ్వంత్, రమేష్, గోపి, రాజమౌళి, నాగయ్య, సతీశ్ , లక్ష్మీ ప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం టిడిపి కార్యాలయంలో ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భంగా, ఖమ్మం జిల్లా టిడిపి నేతలు పార్టీ కార్యాలయం వద్ద గల రామాలయ దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి నారా చంద్రబాబు కి 76 వ జన్మదిన సందర్భంగా 76 కేజీల కేక్ ని కటింగ్ చేసి స్వీట్లు పంచుకొని బాణసంచా పేల్చుతూ అభిమానులు ఒకరికొకరు అభిమాని నాయకుడు చంద్రబాబు కోసం శుభాకాంక్షలు తెలుపుకున్నారు, తదుపరి కార్యక్రమంలో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు-బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు అది ముగించుకొని,కార్యాలయంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్,కొండబాల కర్ణాకర్, వనమా వాసు,మల్లెంపాటి అప్పారావు, వాసిరెడ్డి భాస్కరరావు, చుండూరు రాజరాజేశ్వరి, మేకల సత్యవతి, నాగార్జున శ్రీనివాస్, మందడపు సుధాకర్, ప్యారిస్ వెంకన్న, మీగడ రామారావు, నల్లమాస మల్లయ్య, చంద్ర రవి, పాలడుగు కృష్ణ ప్రసాద్, నున్నా నవీన్, కన్నేటీ పృధ్వీ, నాగండ్ల లక్ష్మణ్, కర్నాటి సీతారాములు, గడిపుడి వెంకటేశ్వర్లు, చింతనిప్పు నాగేశ్వరరావు, రాయల కోటేశ్వరరావు, అశ్వినీ కుమార్,మందపల్లి కోటి, నల్లమల శ్రీనివాస్, పెనుగొండ ఉపేందర్, కామ అనిత, తాడిశెట్టి స్వాతి,ఝాన్సీ, లావణ్య, జైరాం, ఓర్స కృష్ణా, ఆత్మూరి నరేష్, భూపతి,బి రవి, ఎన్ సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు



**చింతకాని ఏప్రిల్ 20ప్రజాజ్యోతి ప్రతినిధి :** ప్రియతమ నేత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు చింతకాని మండల పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది . ముందుగా 76వ జన్మదిన కేకు ని మండల పార్టీ అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు కట్ చేశారు అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంచినారు చంద్రబాబు నాయుడు గారికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు మండల పార్టీ కార్యకర్తలు నాయకులు తెలియజేశారు ఆ తదనంతరం చింతకాని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు నాన్నక రామారావు సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు మల్లెల సత్యనారాయణ మరియు బండి ప్రసాదు సామినేని అప్పారావు చింత నిప్పు ఉమారావు మేడా త్రివేణి చెడే లక్ష్మీప్రసాద్ కూచిపూడి సతీష్ పొనుగోటి బాబు పొనుగోటి మోహన్రావు పోనాటి పరిధి బాబు షేక్ జానీ మియా తాళ్లూరి రాము కొత్తపల్లి శివరాం ముప్పాళ్ళ కోటయ్య కేత బోయిన సురేష్ జక్కి వీరబాబు తాళ్లూరి శేఖర్ రావు గురజాల చిన్న మాధవ శేషగిరి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ద బీరవల్లిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మంజూరు చేయాలి

- ఖమ్మం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రం అందజేసిన పెద్ద బీరవల్లి, సీతానగరం సర్పంచ్ లు
- కలెక్టర్ స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తాం
- పెద్ద బీరవల్లి, సీతానగరం సర్పంచులకు హామీ ఇచ్చిన కలెక్టర్



**బోనకల్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి):** బోనకల్ మండల పరిధిలోనే పెద్ద బీరవల్లి సొసైటీకి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయాలని పెద్ద బీరవల్లి, సీతానగరం సర్పంచులు, రైతులు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దరిశెట్టికి వినతి పత్రం అందజేశారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేస్తామని వారికి కలెక్టర్ హామీ ఇచ్చారు.పెద్ద బీరవల్లి సొసైటీ పరిధిలో పెద్ద బీరవల్లి, జానకిపురం సీతానగరం గ్రామపంచాయతీలు ఉన్నాయని, మొత్తం 1806 ఎకరాలలో మొక్కజొన్న పంట సాగు చేశామని వారు కలెక్టర్ కి వివరించారు. ప్రతి సంవత్సరం పెద్ద బీరవల్లి సొసైటీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మొక్కజొన్నలను కొనుగోలు చేస్తున్నట్లు కలెక్టర్ కు వారు వివరించారు. తాను గతంలో పెద్ద బీరవల్లి సొసైటీ ప్రెసిడెంట్ గ పని చేశానని, ఆ సమయంలో ప్రతి సంవత్సరము రైతుల నుంచి మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా రైతుల నుంచి మొక్కజొన్నలను కొనుగోలు చేసినట్లు పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు కలెక్టర్కు వివరించారు. ప్రైవేటు వ్యాపారులు రైతుల నుంచి అతి తక్కువ ధరకు మొక్కజొన్నలు కొనుగోలు చేస్తున్నారని దీని వల్ల రైతులకు ఆర్థికంగా తీవ్ర నష్టం జరుగుతుందని పెద్ద బీరవల్లి, సీతానగరం సర్పంచులు చింతలచెరువు కోటేశ్వరరావు కొమ్మగిరి బిక్షమయ్య కలెక్టర్ కు వివరించారు. దీంతో కలెక్టర్ స్పందిస్తూ పెద్ద బీరవల్లి సొసైటీ పరిధిలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పెద్దపోలు రామారావు, పెద్దపోలు కోటేశ్వరరావు, పిట్టల రామారావు, చింతలచెరువు పాపారావు, చిలక నాగరాజు, చిలక దాసు, చిలక శివ, చిలక యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఇటీవల ప్రమాదంలో అకాలమరణం పొందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ లో కీలకనేత, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కొరకు పనిచేసిన స్వర్గీయ మహ్మద్ జావేద్ కుటుంబ సభ్యులను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర నాయకులు నాగుబండి రాంబాబు,రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర ఇంచార్జి సుభాష్ యాక్రా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొల్లు కిషన్,లక్ష్మణ్ యాదవ్,అప్సర్ యూసఫ్ జై, కొత్తా సీతారాములు,జహంగీర్ ,లతో కలిసి జావేద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ జావేద్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యంగా ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీకివ్ తీరనిలోటని, జావేద్ క్రమశిక్షణ గల నాయకుడని,కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన వ్యక్తని,అందరితో కలివిడిగా ఉంటూ పార్టీకి ఎనలేని సేవలు అందించిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.అదే విధంగా పార్టీలో వారి కుటుంబ సభ్యులకు తగిన ప్రాతినిధ్యం కల్పిస్తామని కాంగ్రెస్ అధినాయకుల ద్వారా తగు ప్రాతినిధ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ముక్రం అలీ ఖాన్,అవేజ్,కార్పొరేటర్లు మలీధు వేంకటేశ్వరరావు,లకావత్ సైదులు నాయక్,మిక్కిలినేని నరేందర్,నగర కాంగ్రెస్ నాయకులు జాకీర్ హుస్సేన్, రఫీ,కరుణాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న జాబ్ మేళా నిర్వహణ

- జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం ఖమ్మం సి.ఎం.ఆర్. టెక్స్టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఏప్రిల్ 22న బుధవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం హవేలీ రెస్టారెంట్ కు ఎదురుగా ఉన్న టీటీడీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.హ్యూమన్ రిసోర్స్ (మెల్) ఒక ఉద్యోగానికి ఎంబిఏ హెచ్ఆర్ డిగ్రీ అర్హత గల అభ్యర్థులు,కస్టమర్ సేల్స్ అసోసియేట్ (మేల్,ఫీమేల్) (30) ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి. అర్హత గలవారు, కస్టమర్ రిలేషన్ షిప్ ఎగ్జిక్యూటివ్ (ఫీమేల్) ఒక ఉద్యోగానికి ఎస్.ఎస్.సి.,ఇంటర్ అర్హత గల వారు అర్హులని ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 35 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 32 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి అర్హత గల 35 సంవత్సరాల లోపు వయస్సు గల నిరుద్యోగ యువతీ,యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు స్టోర్ మేనేజర్ సెల్ నెంబర్ 7670901539 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.



## మహాత్మ శ్రీ బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

- బిసి అభివృద్ధి అధికారి జ్యోతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మహాత్మ బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జి.జ్యోతి అన్నారు.కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మహాత్మా బసవేశ్వరుని జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథులతో కలిసి పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జీవీ కృష్ణారా వు, ఎం.నందిని,ఆర్.భాగ్యమ్మ,బి.నరేష్‌కుమార్,బి.భార్గవ్, ఆర్. భరణి, రాజేంద్ర ప్రసాద్, కె.కోటేశ్వరరావు, జికెవి బలరాంశ్రీ, బి.సాయి విజయ్, బీసీ కుల సంఘ నాయకులు మహాత్మ బసవేశ్వర విశిష్టతను, జీవిత ఆశయాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ట్రీ కటింగ్ పనులను అడ్డుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**ఖమ్మం. ప్రజా జ్యోతి . ఏప్రిల్ 20.** ఖమ్మం నగరంలోని బోనకల్ రోడ్డు లో ట్రీ కటిం గ్ పనులను అడ్డుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధితుడు తేజావత్ బిక్షం సోమవారం విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఘటన స్థలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జూలై 3న(2024)లో అప్పటి ఆర్ అండ్ బి డీఈ చంద్రశేఖర్ త మకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు.బోనకల్ నుంచి ఖమ్మం వెళ్లే మా ర్గంలో 6 కిలోమీటర్ల మేర ప్రస్తుత ఆర్అండ్ బి ఇఇ పవన్ కుమార్ కూడా ట్రీ కటింగ్ కు అధికారికంగా అనుమతిని కూడా ఇచ్చినట్లు బాధితుడు పేర్కొన్నా రు.అదేవిధంగా అటవీశాఖ కు 43 చెట్లకు రూ.59,736 లు డిడి చెల్లించినట్లు తెలిపారు. ఎలాంటి అవకతవలకు పాల్పడకుండా అడ్డదారిలో కాకుండా అధికారికంగా ట్రీ కటింగ్ చేసేందుకు వెళ్లగా,భూక్య రమేష్,తేజావత్ బన్సీ లాల్, బండి వెంకన్న,ధరవత్ రామ్మూర్తి లు కలిసి ట్రీ కటింగ్ చేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు.మా పార్టీ అధికారంలో ఉందని,చెట్లు నరికితే మేమే నరకాలని ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పేర్కొన్నారు.అంతేకాదు దాడికి కూ డా పాల్పడినట్లు బాధితుడు తెలిపారు.మా పనులను అడ్డుకుంటున్న వ్యక్తులపై తక్షణమే చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇంటిపై సీఎం చిత్రం.. తన అభిమానాన్ని చాటుతూ



**రఘునాథపాలెం: ప్రజా జ్యోతి** తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల నిజమవుతుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ₹5 లక్షల ఆర్థిక సాయం అందిస్తుండటంతో, పేద కుటుంబాలు పాత గుడిసెల నుండి శాశ్వత గృహాల లోకి మారుతున్నాయి. నేరుగా ఖాతాల్లోకి నిధులు, పారదర్శకమైన ఎంపిక ప్రక్రియతో సొంత ఇంటి కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు వివరాల్లోకి వెళితే.. రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామం లో నిర్మించిన ఇం దిరమ్మ ఇంటి గృ హప్రవేశానికి సిద్ధమైంది. ఈ సంద ర్భంగా లబ్ధిదారుడు తన అభిమానాన్ని చాటుతూ సీఎం రేవంత్రెడ్డి చిత్రాన్ని తన ఇంటి పైభాగంలో ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచింది. కొత్త ఇంటిని అందంగా అలం కరించి 23న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుచేత గృహప్రవేశానికి సిద్ధం చేసినట్టు సమాచారం

# చిన్న చిన్న ఆలోచనలే పెద్ద ఆవిష్కరణలకు దారి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ఏప్రిల్ 25న ఖమ్మం ఐటీ హబ్‌లో ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమం
- ఇన్నోవేషన్ పంచాయత్ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

చిన్న, చిన్న ఆలోచనలే పెద్ద ఆవిష్కరణలకు దారి చూపిస్తాయని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సంబంధిత అధికారులతో ఇన్నోవేషన్ పంచాయత్ పై సమావేశమయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 25 శనివారం రోజున ఉదయం10 గంటలకు ఖమ్మం ఐటీ హబ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఆవిష్కర్తలు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.రోజువారీ సమస్యలకు పరిష్కారాలు చూపే ఆవిష్కరణలు లేదా కొత్త ఆలోచనలు ఉన్నవారు తదుపరి దశకు తీసుకెళ్లేందుకు మార్గదర్శకత్వం అందిస్తారని చెప్పారు.ఆవిష్కర్తలు, వారికి అవసరమైన సహాయం మధ్య ఉన్న భౌగోళిక దూరాన్ని తగ్గించే ప్రత్యేక వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు.రాష్ట్ర రాజధాని వెలుపల ఉన్న ఆవిష్కర్తలకు కూడా సమానంగా వనరులు అందేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు చెప్పారు.ఈ ప్రోగ్రామ్ లో పాల్గొనేవారు నిపుణులతో నేరుగా చర్చించి,తమ ఆలోచనలు,ఆవిష్కరణలు లేదా వ్యాపార ప్రయాణానికి సంబంధించిన సందేహాలకు వ్యక్తిగత మార్గదర్శకత్వం పొందవచ్చని తెలిపారు.వ్యాపారం లేదా సాంకేతిక సవాళ్లకు తక్షణ పరిష్కారాలపై మార్గనిర్దేశం లభిస్తుందని చెప్పారు.ఆలోచన ధ్రువీకరణ (ఐడియా వలిడేషన్ ), నమూనా అభివృద్ధి (ప్రోటోటైపే డెవలప్మెంట్ ), వ్యాపార విస్తరణ (స్కాలింగ్ ) వంటి అంశాలపై నిపుణుల సలహాలు అందుతాయని తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలు, ఇంక్యుబేషన్ సహాయం పొందేందుకు అవసరమైన కనెక్షన్‌లు ఈ వేదిక ద్వారా సులభతరం అవుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అన్ని శాఖలు సహకరించాలని, ప్రతి జిల్లా అధికారి, మండల స్పెషల్ అధికారి ఈ కార్యక్రమంపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఏప్రిల్ 25న ఖమ్మం ఐటీ హబ్‌లో జరిగే ఈ ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమంలో అనేక మంది మెంటర్లు పాల్గొని ఉత్పత్తులను పూర్తి చేయడం, ఉత్పత్తి పెంపు, మార్కెట్ చేరుకునే విధానాలపై మార్గనిర్దేశం చేస్తారని తెలిపారు.ఇన్నోవేషన్ అంటే కేవలం పెద్ద పెద్ద సాంకేతిక పరిజ్ఞానం మాత్రమే కాదని, చిన్న చిన్న మార్పులు కూడా ఆవిష్కరణలే అవుతాయని చెప్పారు. కొత్త ఆలోచనలు ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగ ప డుతుంద ని, అ వ స ర మైన వారికి ఈ సమాచారాన్ని చేరవేయాలని అధికారులకు సూచించారు. ఆసక్తితో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.సమాజంలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటికి పరిష్కారం కనుగొనేందుకు ఇన్నోవేషన్ కీలకమని పేర్కొన్నారు.అనంతరం అదనపు కలెక్టర్లు జిల్లా అధికారులతో కలిసి ఇన్నోవేషన్ పంచాయత్ గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సమావేశం లో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ప్రతినిధులు అనూష,ఫర్హీన్,ఖమ్మం ఇన్నోవేటర్ వి.శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల కోసం రోడ్డెక్కిన రైతులు

**బోనకల్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ):** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఆరుగాలం కష్టపడిపండించిన మొక్కజొన్న పంటను సకాలంలో అమ్ముకునే పరిస్థితి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన రైతులు అఖిలపక్ష నాయకులు కలిసి సోమవారం బోనకల్ – ఖమ్మం ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆ తరువాత అక్కడినుండి మండల కేంద్రానికి వచ్చిఅనంతరం తహశీల్దార్ కార్యాలయ ఛాంబర్ లో కూర్చొని ఆందోళన చేపట్టారు. జిల్లా అధికారుల నుండి సరైన హామీ వచ్చేవరకు ఈ పోరాటం ఇక్కడే కొనసాగిస్తామని నాయకులు తాహసిల్దార్ కు తెలిపారు. మండలంలో సరిపడా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో అమ్మకాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు. ఈ పరిస్థితిని దళారులు ఉపయోగించుకుని రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. దళారుల నుండి మోసపోకుండా రైతులను కాపాడేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్నదాతల సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని నాయకులు తాహసిల్దార్ ఎదుట మండిపడ్డారు. ఇకనైనా స్పందించి రైతులపై కనికరం చూపి పండించిన మొక్కజొన్న పంటతో రైతులు నష్టపోకుండా వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆ తర్వాత మండల తాహసిల్దార్ వెంటనే జిల్లా అధికారులకు సమాచారం అందించారు. అందించిన వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి తాహసిల్దార్ కు రెండు గ్రామాలలో మంగళవారం కల్లా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తహసిల్దార్ కు ఆదేశించారు. దీనితో రైతులు ఆందోళన నిర్మించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోతు నాగేశ్వరరావు, బిజెపి ఎస్సీ సెల్ నాయకులు తాళ్లూరి సురేష్, బిఆర్ఎస్ నాయకులు బంధం నాగేశ్వరరావు, కొమ్మినేని ఉపేందర్, మూడవత్ సైదా, భూక్యాలక్య , వేణు, తన్నీరు పుల్లయ్య, దొండపాటి సత్యనారాయణ, రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## పోషకాహారం తోటి పిల్లల భవిష్యత్తు

- సర్పంచ్ మోతి వీరస్వామి.



**కారేపల్లి, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోనిరేగుల గూడెం గ్రామపంచాయతీలో సోమవారం సర్పంచ్ వీసం మూతి వీరస్వామి, సూపర్వైజర్ దేవేంద్ర అధ్యక్షతన పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించడం జరిగిందే. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరుధాన్యాల గురించి ప్రీస్కూల్ కార్యక్రమాలు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య, వారికి ఆరోగ్య విద్య గురించి వివరించడం జరిగింది. పోషణ్ పక్వాడలో భాగంగా అక్షరాభ్యాస వేడుకను నిర్వహించడం జరిగింది. పుట్టినప్పటినుంచి నుంచి 6సంవత్సరాల పిల్లల ఆరోగ్యం మెదడు అభివృద్ధి మెరుగుపరచడం గురించి తల్లిదండ్రులకు సంరక్షకులకు పంపించే విధంగా అంగన్వాడి కేంద్రాలకు పంపించే విధంగా తల్లిదండ్రులను కోరడం జరిగింది. పిల్లల్లో క్రియేటివిటీ పెంపొందించడానికి కృషి చేయాలని రోల్ ప్లేస్ జానపద కళలు చిన్న నాటకాలు చేయించడం దీనివలన పిల్లల్లో సాంఘిక అభివృద్ధి జరుగుతుందని వివరించడం జరిగింది. శ్రీమంత వేడుకను నిర్వహించి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను గూర్చి వివరించడం జరిగింది. అలాగే గర్భిణీ బాలింతలు అంగన్వాడీ కేంద్రానికి వచ్చి ఆరోగ్యలక్ష్మి భోజనం చేయాలని అని వివరించారు. అదేవిధంగా 0 నుండి 6 సంవత్సరాలలోపు పిల్లలందరినీ ఖచ్చితమైన బరువులు, ఎత్తులు తీసి సరైన బరువులో ఉన్నారా లేదా అని చెక్ చేయించుకొని బరువు తక్కువ ఉన్నట్లయితే పల్లె దవాఖాన డాక్టర్ గారికి చూపించి ఆరోగ్య పరీక్షలు చేయించి మందులు ఇప్పించబడును వారికి బాలామృతం, రోజు ఒక గుడ్డు ఇంటిదగ్గర వారికి బరువు పెరిగేంతవరకు అంగన్వాడీ టీచర్ ఆశా సంరక్షణ లోనే కౌన్సిలింగ్ ఇప్పించబడునని ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ, గ్రామపంచాయతీ సెక్రెటరీ రవికుమార్,స్కూల్ టీచర్ బన్సీ లాల్, అంగన్వాడీ టీచర్స్ వి. సీత, ఈశ్వరి ఈ. పాపమ్మ, పి. కుమారి, ఎస్.నాగమణి, ఆశలు కే. రాంబాయి, నాగరత్నం, బాలింతలు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# కాబోయే ముఖ్యమంత్రి కల్వకుంట్ల కవిత

- వైరా ఇంచార్జ్ గౌరవరపు జగదీష్



**వైరా ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో కలవకుంట్ల కవిత నూతన పార్టీ ఘన విజయం సాధిస్తుందని వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ అన్నారు. సోమవారం ఆయన కామిశెట్టి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ తొలి మహిళ ముఖ్యమంత్రి కల్వకుంట్ల కవితక్క అని నొక్కి చెప్పారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలు ఎన్నో బాధలు పడ్డారని ఉద్యమకారులకు ఆదరణ దక్కలేదని అన్నారు. ఫలితంగనే బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైందని తెలిపారు. తాను 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు మొదటి జై తెలంగాణ నినాదం ఎత్తుకొని ఆంధ్రాకి ఆనుకొని ఉన్న వైరా ప్రాంతంలో ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి తెలంగాణ సాధన ఉద్యమాలను నిర్వహించాము ఉద్యమకారులను గుర్తించకుండా కేసీఆర్ నిర్లక్ష్యం చేయడం వల్లనే మూల్యం చెల్లించుకున్నారు. ప్రజలు గత్యంతరం లేకలేకనే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండున్నరవేళ్ళ పాలనలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యమ్యంగా కవితక్క పెట్టబోయే కొత్త పార్టీ ఉండబోతుందని చెప్పారు. ఈనెల 25న హైదరాబాదులో జరిగే పార్టీ లాంచింగ్ సభకు ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. వైరా నియోజకవర్గం 5 మండలాల నుండి ప్రజలు బస్సుల్లో బయలుదేరుతున్నారని వివరించారు. సురక్షితమైన ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తున్నామని, తెలంగాణ రుసులతో బ్రహ్మాండమైన భోజనాల ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. మహిళలకు ప్రత్యేకమైన కాటేజీలు వాష్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని సభకు వచ్చే మహిళలకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 24 శుక్రవారం రాత్రి 9 గంటలకు వైరా రింగ్ రోడ్డు నుండి బస్సులు బయలుదేరుతాయని సభకు వచ్చే నాయకులు, కార్యకర్తలు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె షాకీర్, రామిశెట్టి ఉపేందర్, సయ్యద్ అతావుల్లా, దొంతబోయిన శ్రీకాంత్, అయోధ్య, కృష్ణ, కట్ల ప్రసాద్, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ నాయకులకు సన్మానం







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీలో స్థానం పొందిన పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు కి జాతీయ అధికార ప్రతి నిధులుగా నయమితులైన నన్నూరి నర్సిరెడ్డి,తిరునగరి జోష్ణ ని శాలువాతో సత్కరించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు మందూరి సాంబశివరావు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్త సీతయ్య వడ్డెం.విజయ్,మహిళా నాయకురాలు చలసాని ఝాన్సీ రాణి,వాసిరెడ్డి స్వాతి,చెరుకూరి చలపతిరావు, బానోత్ చిట్టిబాబు నాయుడు, రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కోరుకొండలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

- మిల్లెట్స్ ప్రాధాన్యతపై సిడిపిఓ అవగాహన





**కల్లూరు, ఏప్రిల్ 20 :** **ప్రజా జ్యోతి** చిన్నకోరుకొండి సెక్టార్ పరిధిలోని చిన్నకోరుకొండ గ్రామ పంచాయతీలో సోమవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ నిర్మల జ్యోతి పాల్గొని న్యూట్రిషన్ ఫుడ్, చిరుధాన్యాలు (మిల్లెట్స్) పోషక విలువల గురించి తల్లులకు వివరించారు. పోషకాహార లోపాన్ని నివారించడంలో మిల్లెట్స్ పాత్ర, బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గ్రామ స్థాయిలో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గీత నారపరెడ్డి , ఉప సర్పంచ్ సుబ్బారావు , పంచాయతీ సెక్రెటరీ మహేష్, మెడికల్ ఆఫీసర్ సాకేత్, ఏఎన్ఎం నాగమణి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ప్రభావతి, అన్నపూర్ణ, దమయంతి, పద్మ కుమారి, నాగలక్ష్మి , యశోదతో పాటు పలువురు తల్లులు పాల్గొన్నారు.

## షేక్ మీరాసాహెబ్ పార్థివదేహానికి నివాళులర్పించిన నాయకులు

**చింతకాని ఏప్రిల్ 20ప్రజా జ్యోతి ప్రతినిధి :**మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో అకాల మరణం చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఎస్.కె మేరా సాహెబ్ పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్,నాగిలిగొండ మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు ఏపూరి రవీంద్ర బాబు గారు మద్దినేని లక్ష్మి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి,మద్దినేని లక్ష్మయ్య, వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల ఆందోళనకు దక్కిన ఫలితం

- ముష్టికుంట్ల, రావినూతల గ్రామాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- ఆనంద వ్యక్తం చేసిన రైతులు



**బోనకల్, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ):**మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల పరిధిలోని ముష్టికుంట్ల, రావినూతల గ్రామ రైతులు సోమవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు అఖిలపక్ష నాయకులతో కలిసి సోమవారం నిరసన చేపట్టారు. వారి నిరసనకు తాహసిల్దార్ వెంటనే జిల్లా అధికారులకు సమాచారం అందించగా వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ముష్టికుంట్ల, రావినూతల గ్రామాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని స్థానిక తహసిల్దార్ మద్దెల రమాదేవికి సమాచారం అందించారు. దీనితో ముష్టికుంట్ల, రావినూతల రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, సిపిఐ మండల కార్యదర్శి యంగల్ ఆనందరావు, బిఆర్ఎస్ నాయకులు బంధం నాగేశ్వరరావు, వేణు, బిజెపి నాయకులు గుగులోతు నాగేశ్వరరావు, తాళ్లూరి సురేష్, మరీదు పరశురాం, సిపిఎం నాయకులు దొండపాటి సత్యనారాయణ, గుగులోతు పంతు, లావూరి హుస్సేన్, గుగులోతు నరేష్, ఎరగని నాగరాజు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన భజ్యా తండ సర్పంచ్: ఏంపిఓ



**కారేపల్లి, ఏప్రిల్ 20,ప్రజా జ్యోతి:** వేసవికాలంలో త్రాగునీటికి ప్రజల ఇబ్బంది పడకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశామని భజ్యా తండా గ్రామ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు అన్నారు. సింగరేణి మండల పరిధిలోని భజ్యా తండా ప్రధాన రహదారి మార్గంలో బస్సు స్టేజి వద్ద చలివేంద్రాన్ని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్, గ్రామ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు లు సంయుక్తంగా ప్రారంభించారు.సర్పంచ్ మాట్లాడుతూ రహదారి మార్గంలో వెళ్లే ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా చల్లని నీరును అందించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ పరిధిలో ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్టు తెలిపారు. గ్రామపంచాయతీలో వేసవి నీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పంచాయతీ పాలకవర్గం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శి ధారావత్ జ్యోతి, గ్రామ పెద్దలు అజ్మీర హేమ్ల నాయక్, అజ్మీర శంకర్,రవి,సామ్య,బానోత్ హత్తీరాం,తిరుపతి పాల్గొన్నారు.

## వేంసూర్ లో పిడమర్తి పర్యటన

- పలువురిని కలిసిన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి



**వేంసూర్ ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** వేంసూరు మండలం లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి పర్యటించారు ఈరోజు పిడమర్తి పలువురు నేతలను కలిశారు అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు సత్తుపల్లి నియోజకవర్గం లో పర్యటన సందర్భంగా పిడమర్తి రవి ఆయా మండలాల్లో పర్యటించారు అందులో భాగంలో వేంసూరు లోని అనేక గ్రామాల్లో ఆయన ఈరోజు పర్యటించారు పలువురు నేతలను కలిసి ముచ్చటించారు